




PRGI No: TNBIL/25/A0852

pratirojunewspaper@gmail.com

# ప్రతిరోజు

www.pratiroju.in

PRATI ROJU

Ph: 8608296990








సంపుటి : 01 సంచిక : 190 పేజీలు : 04 CHENNAI గురువారం 18 - 12 - 2025 వెల : 5

Volume : 01 Issue : 190 Pages 04 CHENNAI Thursday 18 - 12 - 2025 Price : Rs. 5 /-

CIRCULATED By: CHENNAI, CHITHOOR, GUNTUR, HYDERABAD, KRISHNA, NELLORE, PRAKASAM, VIJAYAWADA, VIZAG, WEST GODAVARI


## పవన్ కల్యాణ్‌ను కలిసిన యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్




విజయవాడ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశం

ద్వైపాక్షిక సహకారం, అభివృద్ధిపై ఇరుపక్షాల మధ్య చర్చ

సమావేశంలో పాల్గొన్న అమెరికా ఎంబసీ ప్రతినిధులు

## సంజీవని ప్రాజెక్టు ద్వారా

# డిజిటల్ హెల్త్ రికార్డులు

- వైద్యారోగ్య నిపుణులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్
- వైద్యారోగ్య రంగంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు అమలు
- ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామన్న సీఎం చంద్రబాబు
- వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున పెరగాలన్నారు
- రోగ్య సమస్యల కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాలని అధికారులకు సీఎం సూచించారు
- రాష్ట్రంలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలు రూపొందిస్తున్నామని వెల్లడించారు
- సామర్థ్యాల పెంపుతోపాటు ప్రజలకు అత్యున్నత సేవలు అందాలని ఆదేశించారు



సంజీవని ప్రాజెక్టు ద్వారా పౌరులకు డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. తద్వారా పౌరులకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. వైద్యారోగ్య నిపుణుల బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వైద్యారోగ్య రంగంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని చంద్రబాబు వివరించారు.రోగ్య సమస్యల కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాలని అధికారులకు సీఎం సూచించారు. వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున - మిగతా 2 లో

## 18 నెలలుగా ఏపీలో మ్యాజిక్ జరుగుతోంది




- ఆ రహస్యం ఏంటని సీఎంలు అడుగుతున్నారు: మంత్రి నారా లోకేశ్
- భోగాపురం వద్ద జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు
- ప్రపంచ ఏవియేషన్ వర్క్ ఫోర్స్‌లో 25% తెలుగువారే ఉండాలన్నదే లక్ష్యం
- విజన్ ఉన్న నేతలను విజన్ లేనివారు ఎగతాళి చేస్తారన్న లోకేష్
- ఏపీ అభివృద్ధికి మిస్సైల్స్, జీపీఎస్‌గా పనిచేస్తున్నామని వ్యాఖ్య
- ఉచితంగా 136 ఎకరాలు అందించిన మాన్సాస్ ట్రస్ట్

ఆంధ్రప్రదేశ్‌లో ఒక చారిత్రక ఘట్టానికి అంకురార్పణ జరిగిందని, భోగాపురం సమీపంలో ఏర్పాటు కానున్న జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలవనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ సివిల్ ఏవియేషన్ రంగంలోని వర్క్ ఫోర్స్‌లో 25 శాతం తెలుగువారు ఉండాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ఆయన స్పష్టం - మిగతా 2 లో

## 600 బిలియన్ డాలర్ల సంపదతో

# ఎలాన్ మస్క్ సరికొత్త చరిత్ర

- 600 బిలియన్ డాలర్ల సంపద సాధించిన తొలి వ్యక్తిగా ఎలాన్ మస్క్
- స్పేస్ఎక్స్ పబ్లిక్ ఇష్యూకి రానుందన్న వార్తలతో భారీగా పెరిగిన సంపద
- టెస్లా షేర్ల పెరుగుదల, ఎక్స్ఏఐ వెంచర్ కూడా కారణం
- చరిత్రలోనే అత్యంత సంపన్నుడిగా మస్క్ రికార్డు



టెక్ దిగ్గజం, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చరిత్ర సృష్టించారు. 600 బిలియన్ డాలర్ల నికర సంపదను సాధించిన తొలి వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ వెల్లడించిన వివరాల ప్రకారం సోమవారం నాటికి ఆయన ఈ అరుదైన మైలురాయిని అధిగమించారు. ముఖ్యంగా ఆయనకు చెందిన స్పేస్ టెక్నాలజీ సంస్థ 'స్పేస్ఎక్స్' త్వరలో పబ్లిక్ ఇష్యూకి రానుందన్న వార్తలే ఈ భారీ పెరుగుదలకు కారణంగా నిలిచాయి. స్పేస్ఎక్స్‌ను సుమారు 800 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో పబ్లిక్ లిస్టింగ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని రాయిటర్స్ తన - మిగతా 2 లో

## టీటీడీ కీలక నిర్ణయాలు

## అర్చకుల వేతనం రూ.45 వేలకు పెంపు



- తిరుపతిలో 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణం
- అర్చకులు, ఇతర సిబ్బంది వేతనాల్లో భారీ పెంపు
- ముంబై బాంద్రాలో రూ.14.40 కోట్లతో శ్రీవారి ఆలయానికి ఆమోదం
- టీటీడీ విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాసులు, మధ్యాహ్న భోజన పథకం
- రథాలు, ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో దివ్య వృక్షాల పెంపకం

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి భక్తుల సౌకర్యం, సంస్థాగత బలోపేతం లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తిరుపతిలో 20 ఎకరాల విస్తీర్ణంలో భారీ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మించాలని, ముంబైలోని బాంద్రాలో శ్రీవారి ఆలయాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో - మిగతా 2 లో

## ఉపాధి హామీ పథకానికి

## గాంధీ పేరు తొలగింపు




తీవ్రంగా స్పందించిన శశి థరూర్

ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం కొత్త బిల్లు

పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగింపు


నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపేలా కొత్త నిబంధనలు

ఇది గ్రామీణ పేదలపై దాడి అంటూ విపక్షాల ఆందోళన

బిల్లును వ్యతిరేకిస్తూ లోక్‌సభలో తీవ్ర నిరసనలు

## సోనియా గాంధీతో సమావేశమైన

# సీఎం రేవంత్ రెడ్డి



- ఢిల్లీలో సోనియాను కలిసి విజన్ డాక్యుమెంట్ అందించిన సీఎం రేవంత్ రెడ్డి
- 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ సమర్పణ
- రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, భవిష్యత్ ప్రణాళికలపై చర్చ
- రేవంత్ రెడ్డి దార్శనికతను అభినందించిన సోనియా
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను ఆమెకు అందజేసి, రాష్ట్ర భవిష్యత్ - మిగతా 2 లో

## ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు




మంత్రి సీతక్క హెచ్చరిక

రెండు విడతల పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయన్న మంత్రి

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందన్న సీతక్క

పూర్తిస్థాయి నిధులు గ్రామాలకు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు వెల్లడి

## దేశంలోనే అత్యధిక జనాభా కలిగిన

## అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా జీహెచ్ఎంసీ

- 2,050 చదరపు కిలోమీటర్లకు పెరగనున్న విస్తీర్ణం
- 1.12 కోట్ల నుంచి 1.34 కోట్లకు పెరగనున్న జనాభా
- రెట్టింపు కానున్న కార్పొరేషన్ వార్డుల సంఖ్య
- సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యయనం ఆధారంగా వార్డుల డీలిమిటేషన్‌ను నోటిఫై
- ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలను, అభ్యంతరాలను కోరింది
- ఇప్పటివరకు 3,000కి పైగా అభ్యంతరాలు
- అభ్యంతరాలను సమర్పించడానికి నేడు చివరి తేదీ అని వెల్లడించారు




నగర శివారులోని 27 మున్సిపాలిటీలను విలీనం చేయడం ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) విస్తీర్ణం, జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించనుంది. జీహెచ్ఎంసీ సరిహద్దులు ప్రస్తుతం ఉన్న 650 చదరపు కిలోమీటర్ల నుంచి 2,050 చదరపు కిలోమీటర్లకు విస్తరిస్తాయి. జనాభా 1.12 కోట్ల నుంచి 1.34 కోట్లకు పెరిగే అవకాశముంది. మున్సిపల్ వార్డుల సంఖ్య రెట్టింపై 300కు చేరుకుంటుంది.పంచాయతీలు, మున్సిపాలిటీలు, చిన్న కార్పొరేషన్లు సహా 27 మున్సిపాలిటీలు విలీనం కావడం వలన జీహెచ్ఎంసీ తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్‌గా - మిగతా 2 లో